TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 92 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.27.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# త్వరలో డీసీసీ అధ్యక్షుల ప్రకటన




న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ కసరత్తు తుది అంకానికి చేరింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నేతలతో భేటీ అనంతరం సామాజిక న్యాయం, సమర్థులైన వారికి డీసీసీ బాధ్యతలు అప్పగించాలని అధిష్టానం నిర్ణయించింది. ఈ మేరకు శనివారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్%ూ% సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌లతో వేర్వేరుగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి దాదాపు రెండు గంటల పాటు డీసీసీ ఎంపిక, రాష్ట్రంలోని తాజా అంశాలపై కేసీ ప్రత్యేకంగా చర్చించారు. తొలుత సీఎం రేవంత్‌రెడ్డితో కేసీ వేణుగోపాల్ భేటీ అయ్యారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ చీఫ్‌లతో వన్ టూ వన్ సమావేశాలు చేపట్టారు. కాగా.. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, సంఘటన్, సృజన్ అభియాన్ పురోగతి, జిల్లా స్థాయి నాయకత్వ మార్పులపై విశ్లేషణాత్మక చర్చలు జరిపారు. ప్రధానంగా రాష్ట్రంలో మొత్తం 35 డీసీసీలకు, 4 కార్పొరేషన్లకు అధ్యక్షులను ఎంపిక చేయాల్సి ఉంది. ఇందుకోసం దాదాపు నెలకుపైగా చర్చ సాగుతోంది. ఈ ఎంపికపై ఏఐసీసీ నియమించిన 22 మంది పరిశీలకులు సైతం రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ఒక్కో డీసీసీ పదవికి ముగ్గురు పేర్లను సూచించారు. ఈ జాబితాను తాజాగా ఏఐసీసీ పరిశీలకులు అధిష్టానానికి సమర్పించారు. ఈ జాబితాతో పాటు సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ అభిప్రాయాలను కేసీ వేణుగోపాల్ అడిగి తెలుసుకున్నారు. తద్వారా ఎలాంటి వివాదాలూ లేని పలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను ఖరారు చేసినట్టు తెలిసింది. ప్రస్తుతం ఫైనల్ చేసిన పంజాబ్, రాజస్తాన్ రాష్ట్రాలతో పాటు తెలంగాణ జాబితాను ఒకటి, రెండు రోజుల్లో పార్టీ అధిష్టానం ప్రకటిస్తుందని ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. ప్రధానంగా తెలంగాణలోని ప్రస్తుత తాజా రాజకీయ పరిణామాలు, మంత్రుల మధ్య విభేదాలు, పార్టీ అంతర్గత అంశాలపై చర్చించనున్నట్టు సమాచారం. వీటితో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, లోకల్ బాడీ ఎన్నికలపై హైకోర్టు స్టే, మంత్రివర్గ విస్తరణ, ఇతర అంశాలను కేసీకి సీఎం వివరించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

ఇతర పదవుల్లో ఉన్న వారికి అవకాశం లేదు : పీసీసీ చీఫ్

సమర్థులైన వారినే డీసీసీ అధ్యక్ష పదవులకు ఎంపిక చేస్తామని పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అయితే ఈ పదవుల ఎంపికలోనూ సామాజిక న్యాయం ఉంటుందని చెప్పారు. కనీసం పార్టీలో ఐదేండ్లు పనిచేసిన వారే ఈ పదవికి అర్హులని నిబంధన పెట్టినట్టు వెల్లడించారు. డీసీసీల నియామకాల్లో అందరి అభిప్రాయాలను అధిష్టానం తీసుకుంటుందన్నారు. ఇప్పటికే జిల్లాల అధ్యక్షులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సమర్థవంతమైన వారిని డీసీసీ అధ్యక్ష పదవికి ఎంపిక చేస్తామని అన్నారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. అలాగే ఇతర పదవుల్లో ఉన్నవారికి డీసీసీ పదవి ఇవ్వకూడదనే నిబంధన ఉందని చెప్పారు.

## భారత్-ఆసియాన్ బంధం దృఢమైనది



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలను విస్తరించుకునేందుకు భారత్ అవలంబిస్తున్న యాక్ట్ ఈస్ట్ విధానానికి ఆసియాన్ సదస్సు మూల స్తంభమని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఆదివారం ప్రారంభమైన ఆసియాన్ సదస్సును ఉద్దేశించి ఆయన వర్చువల్‌గా ప్రసంగిస్తూ భారత్, ఆసియాన్ రెండూ కేవలం వాణిజ్య భాగస్వాములు మాత్రమే కావని, అవి సాంస్కృతిక భాగస్వాములు కూడా అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్ ఆంక్షలతో ప్రపంచ దేశాలు పలు సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో మోడీ ఈ వ్యాఖ్య చేశారు. 'ప్రపంచ జనాభాలో దాదాపుగా నాలుగో వంతుకు మనం ప్రాతినిధ్యం వహిస్తున్నాం. మనం కేవలం జనాభాను మాత్రమే పంచుకోవడం లేదు. సంస్కృతి, విలువలను కూడా గ్లోబల్ సౌత్‌లో మనం భాగస్వాములం' అని ఆయన అన్నారు.వివిధ అంశాలపై ఆసియాన్ దేశాలు కలసికట్టుగా పనిచేయాలని మోడీ సూచించారు. ఏ విపత్తులో అయినా ఆసియాన్ స్నేహితులకు అండగా ఉంటామని చెప్పారు. అది హెచ్ఏడీఆర్ కావచ్చు బ్లూ ఎకానమీ కావచ్చు సముద్ర భద్రత కావచ్చు భారత్ సహకారం వేగవంతంగా పెరుగుతోందని తెలిపారు. అందుకే తాము 2026ను ఆసియాన్-ఇండియా సముద్ర సహకార సంవత్సరంగా ప్రకటిస్తున్నామని అన్నారు.

## మెట్రో ఫేజ్-2 పనులకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డంకులు పెడుతున్నారు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 46వేల మంది చిన్నారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. మంత్రుల పంచాయితీ ముగిసిన అధ్యాయమని పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మహేశ్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పరిస్థితులను పార్టీ హైకమాండ్ గమనిస్తోందన్నారు.

కొందరు ఎమ్మెల్యేలకు డీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని మహేశ్‌కుమార్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. తొలి నుంచి పార్టీకి సేవచేసిన కుటుంబాలకు అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి సరైన సహకారం లేదని ఆయన ఆరోపించారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలని, ఆ తర్వాత అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 పనులకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డంకులు పెడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 10 ఏళ్లు భారత రాష్ట్రసమితి అభ్యర్థులే గెలిచారని, మరి ఓట్ చోరీ ఎవరు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై తొలుత ఫిర్యాదు చేసింది సీఎం రేవంత్‌రెడ్డే అని గుర్తు చేశారు. అధికారులు, మంత్రులు ఎవరైనా జవాబుదారీగా ఉండాలని సూచించారు.

# కేసీఆర్ నీడలోంచి గెంటేశారు



నిజామాబాద్ :అమృత్ తెలంగాణ: 'నేను 27 ఏండ్ల వయసులో ఉన్నప్పుడు ఉద్యమంలోకి వచ్చా. 20 ఏండ్లుగా తెలంగాణ కోసం, కేసీఆర్ కోసం, టీఆర్ఎస్, ఆ తర్వాత బీఆర్ఎస్ కోసం పనిచేశా. బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలే. కానీ నన్ను కుట్ర చేసి పంపించారు. నిజామాబాద్‌లో నా ఓటమి కుట్రనా? కాదా? ఆలోచించాలి. ఇక్కడ ఏం కుట్ర జరిగిందో చిన్న పిల్లలను అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా సరే నాన్నపైనా, బీఆర్ఎస్‌పైనా ప్రేమతో భరించా. కానీ ఇంటి గుట్టు బయటపెట్టి నన్ను ఇబ్బంది పెట్టారు. ఇన్నాళ్లు కేసీఆర్ నీడలో ఉన్నా. ఇప్పుడు ఆ నీడలోంచి నన్ను బయట పడేశారు. అందుకే నా దారి నేను వెతుక్కున్నా. మీరు ఆశీర్వదిస్తారని మీ కోసం వచ్చాను.. మీరు అండగా ఉంటారని నమ్ముతున్నాను" అని తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నాలుగు నెలలపాటు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో చేపట్టనున్న 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి శనివారం ప్రారంభించారు. అంతకుముందు హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపానికి ఆమె నివాళి అర్పించారు. ఆ తర్వాత జిల్లాకు వచ్చిన కవితకు జాగృతి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాగృతి కార్యాలయం వద్ద మాట్లాడారు. '5 నెలలుగా జరుగుతున్న రాజకీయ పరిణామాల కారణంగా నిజామాబాద్ రాలేకపోయాను. నేను నిజామాబాద్ కోడలిని. ఇది నా గడ్డ.ఎప్పటికైనాఈగడ్డలోనే కలిసిపోతా.." అని అన్నారు. '10ఏండ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ అమర వీరుల కుటుంబాలకు గౌరవం,న్యాయం దక్కలేదు. ఆనాటి ఉద్యమకారులకు, ఈనాటి ఉద్యమకారులకు కూడా అన్యాయం జరిగింది. ప్రతి అమరవీరుల కుటుంబానికి కోటి రూపాయలు వచ్చే వరకుఉద్యమంచేస్తాం.ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నా' అని కవిత అన్నారు. రాష్ట్రంలో పేద వారికి ఇండ్లు, వైద్యం, విద్య అందాల్సిన అవసరం ఉందని, నిజామాబాద్ గవర్నమెంట్ ఆస్పత్రి పరిస్థితి దయనీయంగా మారిందని కవిత అన్నారు. కాంగ్రెస్‌కు పాలన చాతకావట్లేదని, ఈ జిల్లాకే చెందిన పీసీసీ ప్రెసిడెంట్‌మహేశ్ గౌడ్ దీనిపై ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా నవీపేట్ మండలం యంచలోపొలాలు ముంపునకు గురైన రైతులతో కవిత సమావేశం అయ్యారు.

## మెగాస్టార్ చిరంజీవిని కలిసిన ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎఫ్‌జేఏ) నూతనంగా ఎన్నికైన సభ్యులు నిన్న మెగాస్టార్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు సంస్థ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి చిరంజీవికి వివరించారు. ప్రధానంగా సినీ జర్నలిస్టుల కోసం హెల్త్ ఇన్సూరెన్స్, యాక్సిడెంటల్ పాలసీ వంటి పథకాలు అమలులో ఉన్నాయని, ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించినప్పుడు తక్షణ సహాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని టీఎఫ్‌జేఏ సభ్యులు తెలిపారు. అలాగే భవిష్యత్తులో జర్నలిస్టుల కోసం హౌసింగ్ సొసైటీ, క్లబ్ హౌస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని వెల్లడించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం: సీపీ సజ్జనార్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మద్యం సేవించి వాహనాలు నడిపేవారు టెర్రరిస్టులతో సమానమని సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై వారి చర్యలు ఉగ్రవాద చర్యల కన్నా ఏమాత్రం తక్కువ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 20 మంది ప్రాణాలను బలిగొన్న కర్నూలు బస్సు ప్రమాదం నిజానికి ప్రమాదం కాదని, అది ఒక తాగుబోతు బైకర్ నిర్లక్ష్యం వల్ల జరిగిన దారుణ మారణకాండ అని ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.

కర్నూలు ప్రమాద ఘటన వివరాలను సజ్జనార్ పంచుకున్నారు. బి. శివ శంకర్ అనే బైకర్ మద్యం మత్తులో తన బైక్‌పై నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని తెలిపారు. తెల్లవారుజామున 2:24 గంటలకు ఓ పెట్రోల్ బంకులో బైక్‌లో ఇంధనం నింపుకున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో నమోదయ్యాయని, సరిగ్గా 2:39 గంటలకు ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు. అతని బాధ్యతారాహిత్యం క్షణాల్లో ఎన్నో కుటుంబాలను సర్వనాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

"మద్యం తాగి వాహనాలు నడిపేవారు ప్రతీ విషయంలోనూ టెర్రరిస్టులే. నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను. వారు ప్రాణాలను, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తారు. ఇలాంటి చర్యలను ఎప్పటికీ సహించబోం," అని సజ్జనార్ స్పష్టం చేశారు.

ఇకపై హైదరాబాద్‌లో డ్రంక్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సజ్జనార్ ప్రకటించారు. మద్యం మత్తులో పట్టుబడిన ప్రతి ఒక్కరూ చట్టం యొక్క పూర్తి పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. అమాయకుల జీవితాలను ప్రమాదంలో పడేసే వారి పట్ల ఎలాంటి కనికరం, మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పారు. డ్రంక్ డ్రైవింగ్‌ను ఒక పొరపాటుగా చూడటం సమాజం మానుకోవాలని, అది జీవితాలను నాశనం చేసే నేరమని, దానికి తగ్గ శిక్ష కచ్చితంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## సాహిత్య సాంస్కృతిక మూలాలను వెలికితీసిన పరిశోధన

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సాహిత్య సాంస్కృతిక మూలాలను వెలికితీసిన పరిశోధనా గ్రంథం, ఈ 'కురుమల సాహిత్యం, చరిత్ర సంస్కృతి' అని అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. ఛాయ సాహిత్యోత్సవ వేదికలో బర్ల మహేందర్ రాసిన పరిశోధన గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. ఆచార్య సూర్యా ధనంజయ మాట్లాడుతూ కురుమల సాంస్కృతిక చరిత్రను, ఒగ్గుకథను, మౌఖిక సాహిత్యాన్ని ఎంతో కష్టపడి వెలికితీసిన పరిశోధన అని, మహేందర్ కృషిని అభినందించారు. ఈ పుస్తకాన్ని నవతెలంగాణ ప్రచురించడం సంతోషకరమన్నారు. ఆచార్య రజని మాట్లాడుతూ ఇది కేవలం కురుమల సాహిత్యమే కాదు, సామాన్య ప్రజల సాహిత్యమని అందరూ చదవాలని కోరారు. నవతెలంగాణ బుకహేచిస్ ఎడిటర్ కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో బుక్ హౌస్ జనరల్ మేనేజర్ వాసు, మహేందర్, కె.శ్రీనివాస్, అల్లం నారాయణ, సంగిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం వల్ల ఆలోచనాశక్తి, జ్ఞానాభివృద్ధి పెరుగుతాయి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## పుస్తకాలు చదవడం ద్వారా ఆలోచనాశక్తి, జ్ఞానాభివృద్ధి పెరుగుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదివారం స్థానిక గాంధీ పార్క్‌లో నిర్వహించిన "పుస్తక పఠనం చేద్దాం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, పుస్తక పఠనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుస్తకాలు మనలో ఆలోచనలను పెంచుతాయని, అవి మన జ్ఞానాన్ని విస్తరింపజేస్తాయన్నారు. చదివిన పుస్తకాల్లో నచ్చిన అంశాలను చర్చించడం ద్వారా ప్రజల్లో, విద్యార్థుల్లో పఠనపట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. సమయం దొరికినప్పుడల్లా ఒక మంచి పుస్తకాన్ని చదవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తూ, "పుస్తకాలలోని మంచి విషయాలను నేర్చుకొని ఆచరణలో పెట్టడం ద్వారా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని చెప్పారు. గ్రంథాలయాల్లో ఎన్నో విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంలో కలెక్టర్, స్థానిక పార్కులో పిల్లల లైబ్రరీ ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ గౌరవ సభ్యుడు, సాహితీవేత్త సామల రాజవర్ధన్‌ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అంతకుముందు పలువురు పాఠకులు కలెక్టర్‌కు పుస్తకాలను బహూకరించారు. అనంతరం, క్రీడా పాఠశాల విద్యార్థులకు యూనిఫార్మ్‌లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ జక్కుల శ్రీనివాస్, డిసి ఈ బి సెక్రటరీ గణేందర్, అశోక్, రవీందర్ రెడ్డి, జిల్లాలోని కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, రచయితలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల దరఖాస్తుదారుల కు విజ్ఞప్తి.




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి

1. నిర్మల్ జిల్లా లోని (47) A4 మద్యం దుకాణాల ఎంపిక కోసం 27.10.2025 న ఉదయం 11 గంటలకు ఇదివరకే ప్రకటించబడిన కాన్ఫరెన్స్ హాల్, గ్రౌండ్ ఫ్లోర్, జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయము, నిర్మల్ లో లాటరీ తీయబడును.

2. అసౌకర్యాన్ని నివారించడానికి దరఖాస్తుదారులు ఉదయం 9 గంటలలోపు వేదికకు చేరుకోవాలి.

దరఖాస్తు దారులు లేదా వారి ప్రతినిధి తప్పని సరిగా హాజరు కావాలి.

3. దయచేసి "Receipt cum Entry Pass అసలు ప్రతి మరియు చెల్లుబాటు అయ్యే గుర్తింపు రుజువును తీసుకురండి.

4. మొబైల్ ఫోన్‌లను హాల్‌లోకి అనుమతించరు.

5. ఎంపికైన దరఖాస్తుదారులు అదే రోజు గానీ / మరుసటి రోజు గానీ షాప్ ఎక్సైజ్ పన్ను (RSET) యొక్క మొదటి వాయిదాను చెల్లించాలి మరియు నిర్మల్ DPEO నుండి షాప్ కేటాయింపు యొక్క నిర్ధారణ లేఖను తీసుకోవాలి.

అక్టోబరు 27 తేదీన ఉదయం 11 గంటలకు దరఖాస్తులను లాటరీ పద్ధతి లో డ్రా ద్వారా గౌరవ కలెక్టర్ / జిల్లా మేజిస్ట్రేట్, నిర్మల్ గారి ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు

Md. అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహిబిషన్ / ఎక్సైజ్ అధికారి, నిర్మల్ తెలిపారు.

6. క్రమశిక్షణను పాటిస్తూ లాటరీ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడానికి సహకరించండి.

Md. అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహిబిషన్ / ఎక్సైజ్ అధికారి, నిర్మల్. ఎక్సైజ్ శాఖ, తెలంగాణ రాష్ట్రం.

# విజేతలకు బహుమతులు అందజేసిన బిజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి....





విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా సారంగాపూర్ అక్టోబర్ 26 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలం జాం గ్రామంలో ప్రీమియర్ లీగ్ విజేతలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఇందులో మొదటి విజేత రాంసింగ్ తండా, రన్నరప్ గా స్వర్ణ, గ్రామ జట్లకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం సమీపంలో గల దుర్గా దేవి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ గౌడ్, తక్కల రమణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, మండల అధ్యక్షులు నరేష్, నాయకులు రాంశంకర్ రెడ్డి, గంగారెడ్డి, సాహెబ్ రావ్, మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, చెన్న రాజేశ్వర్, రాజలింగం, లింగారెడ్డి తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



మన్ కీ బాత్ కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి వీక్షిస్తున్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా అక్టోబర్ 26 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ, 127 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిసెమ్మ రాజు పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా లక్ష్మి అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన... పాల్గొన్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి





బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ని సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా సారంగాపూర్ అక్టోబర్ 26 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలం చించోలి గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా విడిసి సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, నాయకులు తక్కల రమణ రెడ్డి, రాంశంకర్ రెడ్డి, గంగారెడ్డి, సాహెబ్ రావ్, గంగాధర్, వెంకటేష్, జమాల్, మైస శేఖర్, కార్తీక్, ముత్యం, లక్ష్మణ్, గంగాధర్, లింగారెడ్డి, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ.





అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 26: అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ పిసిసి సేవాదళ్ విభాగంరాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గము మెట్టుపల్లి పట్టణం ఇంద్ర నగర్ లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి న అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన పలు వివాహాది శుభాకార్యాలకు హాజరై వారికి అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . వారివెంట మావల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, co – ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, రెండ్ల రాజన్న పాల్గొన్నారు

# ఎరుపెక్కిన ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: రంగారెడ్డి సీపీఐ(ఎం) రథ సారథులు కామ్రేడ్ పాషా, నరహరి 36వ వర్ధంతిని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ సభ విజయవంతంగా సాగుతుంది. ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరయ్యారు. పాషా, నరహరికి అశ్రునివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం పట్టణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ నిర్వహించారు. అంతకుముందు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రెడ్ షర్టు ధరించిన శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్ జాతీయ రహదారి స్తంభించింది. పాషా నరహరి నివాళి అర్పిస్తూ ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. వారి జీవిత చరిత్ర, పోరాటాల ఇతివృత్తాలువర్ణిస్తుంటే సభికులు కంట నీరు పెట్టారు. 36వ వర్ధంతి సభకు జిల్లా కార్యదర్శి పి యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, సామెల్,రామ్ చందర్, జగదీష్, కందుకూరి జగన్, చంద్ర మోహన్, ఏర్పాల నర్సింహా,ఆయా మండలపార్టీ కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన ముగ్గురిపై కేసు నమోదు, అరెస్టు

## మత విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియా లో పూర్తిచేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు. టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మతద్వేషాలను రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి ఆదివారం మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతినగర్‌కు చెందిన లోనె సుమిత్, పజారె పవన్, కాంబ్లే ప్రషిత్‌లు బీమా కోరెగావ్ పాటపై కత్తులతో దాడిచేసే వీడియోను పోస్టు చేశారు. దీంతో వారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైన మతద్వేషాలను రెచ్చగొట్టే, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా మరణాయుధాలతో పోస్టు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాట్సప్ గ్రూపుల్లో పోస్టు చేసిన వారిపై, అడ్మిన్లపై సైతం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## టీపీసీసీ ఉపాధ్యక్షులు ను కలిసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



శాలువాతో సత్కరిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ ఆదిలాబాద్ జిల్లాకేంద్రానికి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో వారికి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సత్యనారాయణని శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, co- ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, రెండ్ల రాజన్న పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ తలమడుగు న్యూస్ తలమడుగు మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి బావమరిది కొడుకు వివాహం తేజాపూర్ గ్రామానికి చెందిన బడల పెద్ద పోతారెడ్డి కూతురుతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది మరియు ఇచ్చోడ మండల కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన ప్రిన్సిపాల్ కదం సుదర్శన్ కూతురు వివాహం తిరుమల క్లాసిక్ గార్డెన్స్ లో ఘనంగా జరిగాయి ఈ వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆయన వెంట నాయకులు పాల్గొన్నారులి

## కోరుట్ల,మెట్ పల్లి మున్సిపాలిటీలకు నిధుల మంజూరు



కోరుట్ల అమృత్ తెలంగాణ అక్టోబర్ 26. కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలకు భారీ మొత్తంలో నిధుల మంజూరు చేపించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు UIDF పథకం లో భాగంగా కోరుట్ల.మెట్ పల్లి ఒక్కో మున్సిపాలిటీకి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు మొత్తం 37 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు నిధుల మంజూరు విషమై పలుమార్లు ముఖ్యమంత్రితో చర్చించిన జువ్వాడి నర్సింగరావు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన జువ్వాడి నర్సింగరావు అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు.

# చదువుతోనే జీవితాల్లో కుటుంబాల్లో వెలుగు.....

### చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి..అసోసియేట్ ప్రొఫెసర్. యు. గంగాధర్





మాట్లాడుతున్న కోఆర్డినేటర్ యు గంగాధర్,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి అక్టోబర్ 26 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో గల జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్ తరగతులను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జిల్లా కోఆర్డినేటర్ యు .గంగాధర్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ఇంచార్జ్ సబ్ ఇన్స్పెక్టర్ శంకర్లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక కారణాలతో చదువును మధ్యలోనే ఆపేసిన వారికి ఓపెన్ స్కూల్ విద్య ఎంతో ఉపయోగకరమని, దీనిని అందరు అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. దూరవిద్యలో చదివి ఎందరో మంది గొప్ప గొప్ప స్థాయిలలో నిలిచారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అభ్యర్థులకు సూచించారు. ఈ సందర్భంగా వారు ఎస్ఎస్సి మరియు ఇంటర్లో అడ్మిషన్ పొందిన అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అభ్యర్థులతో పాటు, స్టడీ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ దర్శనం దేవేందర్ మరియు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భూమన్న మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం.






జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 26 జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గౌడిసెల్ అశోక్ రాజ్ , పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు,అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. బహుజనులు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వర్గాలు మూతికి కుండా, నడుముకు తాటాకు కట్టుకుని దుర్భర జీవితం గడిపిన నేపథ్యంలో అంబేద్కర్ ఎన్నో అవమానలు ఎదురైనా ఉన్నత చదువులు చదివి విద్యా అనే ఆయుధం ద్వారా భారత దేశ రాజ్యాంగం రచన బాధ్యతలు మోసి పిడిత వర్గాల బలం, బలగం అయ్యారని కొనియాడారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి అశోక్ రాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్యానే గొప్ప ఆస్తి అని అన్నారు. అంబేద్కర్ మనకు ఇచ్చిన పెద్ద ఆయుధం సక్రమంగా వినియోగించుకోవాలి. చదువుకోకపోవడం మూలనే అంబేద్కరిజం తెలియట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు ద్వారా అంబేద్కర్ వాదం తెలుసుకుంటే చరిత్రలో మనల్ని అణచివేసిన విధానం, అవమానాలు తెలుస్తాయి. చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తకం లో తల వంచితే అది మన తల వంచనివ్వదని అన్నారు. విజ్ఞానవంతుడు ఎవరి దగ్గర మొఖరిల్లడని నొక్కి చెప్పారు. అంబేద్కర్ మంచి నీళ్లు తాగడానికి వెళ్తే అంటరానితనం అవుద్దని తాగనివ్వని స్థితి నుంచి మినరల్ వాటర్ బాటిల్ కొనే స్థాయి రావడం అంబేద్కర్ పెట్టిన విద్య బిక్షే అన్నారు. గొప్పగా రాసిన రాజ్యాంగం అమలు సక్రమంగా లేదు. చదువు ద్వారా అమలు చేయవచ్చు అన్నారు. కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నల్ల శ్యామ్ కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య ఎడిటర్ మట్టిపూలు పత్రిక,ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి,కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం,నకుమల్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్ ఇండియా అంబేద్కర్ సంఘం, మద్దెల నారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్ ఇండియా అంబేద్కర్ సంఘం,కారంగుల వసంతరావు జిల్లా అధ్యక్షులు అల్ ఇండియా అంబేద్కర్ సంఘం,కంటె అంజయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం,బొంకంటి రవి గొల్లపల్లి మండల మనం రిపోర్టర్,బొల్లం ప్రభాకర్, సంకె మహేష్, కంచి సురేష్, చెట్పల్లి రాజనర్సయ్య, దాసండ్ల కమలాకర్, తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# పోలీస్ వర్సెస్ ప్రెస్ టీం

## క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన ఎస్పీ: అశోక్ కుమార్







జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 26: జిల్లా పోలీస్ టీం వర్సెస్, ప్రెస్ టీం ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఆదివారం జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. టాస్ గెలిచిన జిల్లా ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టి నిర్ణీత 12 ఓవర్లకు 90 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 91 పరుగులు చేసి విజయం సాధించింది. అనంతరం విజేత, రన్నర్ జట్టులకు ట్రోఫీ లను, జట్టు సభ్యులకు మెమెంటోలు, "బెస్ట్ బ్యాట్స్మెన్", "బెస్ట్ బౌలర్", "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డులు ఎస్పీ అశోక్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పోలీసులు, మీడియా సమాజానికి రెండు ముఖ్యమైన వర్గాలు అని, మీడియా, పోలీసులు సమాజంలో ఒకే లక్ష్యంతో పనిచేస్తారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని, నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాస్ రావు, సంపూర్ణాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, మెట్పల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి అజీజ్, మల్లారెడ్డి, అమృత్ తెలంగాణ పాత్రికేయులు,తెలుకంటి గంగాధర్,భూరం నారాయణ, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ సి.ఐ లు అనిల్ కుమార్, రామ్ నరసింహ రెడ్డి, సురేష్, రవి, కరుణాకర్, ఆర్ ఐ లు సైదులు, వేణు, ఎస్.ఐ లు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కపాస్ కిసాన్ యాప్ ను రద్దు చేయాలి




ఆదిలాబాద్ : తేమృత్ తెలంగాణ: కంద్రం పత్తి రైతులకై తెచ్చిన కపాస్ యాప్ ను రద్దు చేయాలనీ పత్తి కనుగొలులో తేమ శాతన్ని 20 శాతం వరకు సడలించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎడ్)రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశంను ఆదివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బండారు రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అతివృష్టి కారణంగా రైతులు పంట దిగుబడి సరిగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులు నష్ట పోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం లో సరైన నెట్వర్క్ ఇతర సదుపాయాలు ఇంకా లేనందున కపాస్ యాప్ తో పత్తి కనుగొలు పెట్టడం, ఆదివాసీ రైతులకు అవగాహన లేక టెక్నీకల్ ఇబ్బందులతో ప్రయివేట్ వ్యాపారులకు అమ్మే పరిస్థితి ఉంటుందని కావున పాత పద్దతిలో పత్తి కనుగొలు చేయాలనీ, కపాస్ యాప్ రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. పత్తి లో తేమ 20శాతం వరకు సడలించి కనుగొలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, ఉమ్మడి జిల్లా నాయకులు ఉయిక విష్ణు, తొడసం శంబు, కొట్నాక్ సక్కు, మడవి నాగోరావ్, అశోక్, ఆత్రం కిష్టన్న, కుంర భీంరావు బొజ్జ ఆశన్న పాల్గొన్నారు.

# అందరు కృషితోనే అభివృద్ధి మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ న్యూ హౌసింగ్ బోర్డు భవనం ముందర రెండు మడిగెలకు భూమి పూజ చేయడం జరిగింది. అతి త్వరలోనే ఆ రెండు మడిగలను పూర్తి చేస్తానని కాంట్రాక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ అతి త్వరలోనే ఈ మడిగెలను పూర్తి చేయడం జరుగుతుందని అలాగే కాంపౌండ్ వాల్ ను కూడా అతి త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. మనం సంఘటితంగా ఉంటే ఎలాంటి పనులైనా నెరవేరుతాయని తెలియజేశారు. ప్రతి ఊరు ప్రతి గ్రామం జండా పండుగ కొరకు ఆలోచన చేసి జెండాను ఆవిష్కరించాలని తెలియజేశారు. మన దేవుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో అందరు నడవాలని తెలియజేశారు. మన జాతి బిడ్డల కోసం మన వంతుగా సేవ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న , మాజీ అధ్యక్షులు సూరం భగవాండ్లు , సీనియర్ నాయకులు సింగరి అశోక్ మేదరి స్వామి ఊషన్న మహిళ ఉపాధ్యక్షురాలు విజయ, లక్ష్మి, సుకన్య, అసోసియేట్ అధ్యక్షులు మలపతి సుభాష్ నాయకులు చిలుక పోచ్చన్న , మాదాసు అర్జున్, అయితే పోచ్చన్న,మల్లెల అశోక్, పట్టణ కార్యదర్శి ఎంబడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు


నివాళులు అర్పిస్తున్న మాల సంఘం నాయకులు

# యోగాతోనే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం



మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: యోగాతోనే క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం కలుగుతుంధని ఆనందో్బ్రహ్మ యోగా శిక్షకుల సంఘం ప్రధాన కార్యదర్శి కోల సైదులు అన్నారు. రాష్ట్రస్థాయి ఆనందో్బ్రహ్మ యోగ పోటిలో ప్రతిభ తను వచ్చిన పతాంజలి నిత్య యోగ సాధకులు ఎం రమ, దోమలపల్లి సౌమ్య హన్సిత్, వెూక్షితులను ఆదివారం అయిన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిభకు యోగ సాధన శక్తిని క్రమశిక్షణ ఆత్మ నియంత్రణను ప్రతిబింబిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో దోమలపల్లి నాగయ్య , దుస్స శ్రీనివాస్, సింగు రాంబాబు టీ వై టి సి కోశాధికారి తవుడోజు పిచ్చయ్య, గౌరవ ఆచార్య శివ, ప్రధాన కార్యదర్శి ఎం సరిత, ఎస్ విజయ, పి అరుణ, బి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ : అదిలాబాద్ జిల్లా కేంద్రం పలు గ్రామాలకు చెందిన వివాహ వేడుకలు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ఫంక్షన్ హాల్లలో జరగగా ఆ వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించినా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

వివరాలు.

1) పద్మనాయక గార్డెన్ జాదవ్ క్రిష్ణ నాయక కూతురి వివాహనికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

2)కదం సుదర్శన్ ఇచ్చోడ కూతురి వివాహం అదిలాబాద్ లోని తిరుమల క్లాసిక్ గార్డెన్ లో జరగగా వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించినా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

3) అరే వెంకటేశ్వర్లు %గూజదీ% జైపూర్ గార్ల కూతురి వివాహం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్ లో జరగగా వివాహానికి హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించినా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

4)నూతన వదు వరులను ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ నేరడిగొండ మండలంలోని తేజాపూర్



గ్రామానికి చెందిన బండల పెద్ద పోత రెడ్డి కూతురి వివాహం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో జరగగా వివాహానికి హాజరు నూతన వదు వరులను ఆశీర్వదించారు.

5) జాదవ్ విశాల్ కూతురి నామకరణ మహెూత్సవ కార్యక్రమనికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్ మనవరాలి జన్మదిన వేడుకలు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వజ్ర బంకెట్ హాల్ లో జరగగా కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

# టాప్రా నూతన కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ మిర్యాలగూడ డివిజన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడుగా జీ. సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా పి రామవతారం, ఆర్ జ్ఞానేశ్వర్ రెడ్డి స్వరూప రాణి ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగా ఎం లక్ష్మీనారాయణ పి మాధవరెడ్డి వై దుర్గారాణి కోశాధికారిగా కేశవులు కార్యవర్గ సభ్యులుగా ఈ వెంకటరమణారెడ్డి, ఇజాజ్ అహ్మద్, రామ్ చంద్రు, ఏం రేణుక, నాగువంచ నరసింహారావు లను ఎన్నుకున్నారు. ఈ




సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు, ఆల్ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. సంఘం బలోపేతానికి పాటు పడతానని చెప్పారు. తనను ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


# వ్యాట్ డేనియల్ లవర్ ఇంతందంగానా?



2021లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్లాక్ బస్టర్ హిట్ 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లో అడుగుపెట్టింది సంయుక్త మీనన్. ఇందులో ఆమె రానా దగ్గుబాటి సరసన కథానాయికగా నటించింది. అందానికి అందం నటప్రతిభ ఉన్న నాయికగా పేరు తెచ్చుకుంది. డేనియల్ (రానా) వైఫ్ పాత్రలో డైనమిక్ నటనకు ప్రశంసలు అందుకుంది. 2022లో పృథ్వీరాజ్ 'కడువ'తో బ్లాక్ బస్టర్ ని అందుకుంది. ఇప్పుడు ధనుష్ ద్విభాషా చిత్రం వాతి .. కళ్యాణ్ రామ్ పాన్ ఇండియా మూవీ 'బింబిసార'.. కన్నడలో గాలిపాట 2 చిత్రాల్లో నటిస్తోంది. కెరీర్ పరంగా క్షణం తీరిక లేనంత బిజీ అయిపోయింది సంయుక్త.2016లో పాప్ కార్న్ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన సంయుక్త సూపర్ హిట్ చిత్రం 'తీవండి'లో తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2021లో వెల్లం-ఆనుమ్ పెన్నుమ్ చిత్రాలతో నెమ్మదిగా నిలదొక్కుకుంది. సంయుక్త కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ ఉత్తమ నటి అవార్డును అందుకుంది. భీమ్లా నాయక్ - కడువ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు తనని గోల్డెన్ లెగ్ గా మార్చాయనడంలో సందేహం లేదు. సంయుక్తకు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఇక ఇదే అదనుగా ఈ బ్యూటీ కూడా సోషల్ మీడియాల్లో వరుస ఫోటోషూట్లతో అదరగొడుతోంది.

# కేతిక రాంగ్ టైమ్ లో అడుగుపెట్టిందా?

కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. పూరీ జగన్నాధ్ కొడుకు పూరీ ఆకాష్ హీరోగా నటించిన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కేతిక శర్మ ఆ సినిమా డిజాస్టర్ గా నిలవడంతో పెద్దగా హైప్ తెచ్చుకోలేకపోయింది. కేతిక ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే నాలుగేళ్లవుతుంది. కానీ ఇప్పటివరకు అమ్మడికి సాలిడ్ హిట్ పడింది లేదు. ఇవన్నీ చూస్తుంటే కేతిక ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన టైమ్ కరెక్ట్ కాదనిపిస్తోంది. నాలుగేళ్లుగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఒక్కటి కూడా సక్సెస్ ఇవ్వకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఆఖరికి కేతిక రీసెంట్ గా రాబిన్‌హుడ్ సినిమాలో చేసిన ఐటెమ్ సాంగ్ కూడా ఆమెకు కోరుకున్న సక్సెస్ ను ఇచ్చి, తన కెరీర్ కు బ్రేక్ ఇవ్వలేకపోయింది. రొమాంటిక్ సినిమా తర్వాత కేతిక, నాగశౌర్యతో కలిసి చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్ తో కలిసి చేసిన రంగ రంగ వైభవంగా కూడా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్లుగా నిలిచాయి. దీంతో తన ఆశలన్నీ ఆమె కెరీర్లోనే నటించిన బిగ్గెస్ట్



ప్రాజెక్ట్ అయిన బ్రో సినిమాపై పెట్టుకుంటే ఆ సినిమా కూడా తన ఆశలపై నీళ్లు చల్లుతూ బాక్సాఫీస్ వద్ద ఫెయిలైంది. బ్రో సినిమా తర్వాత టాలీవుడ్ దర్శకనిర్మాతలు కేతికను పట్టించుకోవడం మానేశారు. హీరోయిన్ గా పాత్రలు తగ్గిపోవడంతో కేతిక రాబిన్‌హుడ్ లో ఐటెమ్ సాంగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆ సాంగ్ చేసింది. ఆ సాంగ్ లోని కేతిక బోల్డ్ మూవ్స్ సోషల్ మీడియాలో కాంట్రవర్సీ అయినప్పటికీ, ఆ సెన్సేషనల్ సాంగ్ కూడా అమ్మడి కెరీర్ కు ఏ మాత్రం ఉపయోగపడలేకపోయింది.

# ఇస్మార్ట్ బ్యూటీ సినిమా కష్టాలు..!

నన్ను దోచుకుందువటే సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. హీరోయిన్ గా మొదటి సినిమాతోనే మంచి మార్కులు దక్కించుకుంది. సుధీర్ బాబు కు జోడీగా ఆ సినిమా లో నటించిన నభా నటిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడం తో పాటు పెద్దల యొక్క చూపు పడేలా చేసింది. ఆ సినిమా తర్వాత బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వచ్చాయి. అనూహ్యంగా నభా నటేష్ యొక్క ప్రతిభ గుర్తించిన డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాద్ ఏకంగా ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ ఇచ్చాడు. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడం మాత్రమే కాకుండా ఇస్మార్ట్ పోరీగా నభా నటించిన తీరు అందరిని ఆకట్టుకుంది. హీరోయిన్ గా ఆ సినిమా తో కమర్షియల్ హీరోయిన్ గా ఈ అమ్మడు నిలదొక్కు కోవడం ఖాయం అనుకుంటూ ఉండగా అనూహ్యంగా ఈ అమ్మడి కెరీర్ కు కరోనా కష్టం వచ్చి పడింది. వరుసగా సినిమాల్లో ఆఫర్లు వస్తాయని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా కరోనా వల్ల మొత్తం సీన్ రివర్స్ అయ్యింది. కాస్త గ్యాప్ రావడంతో ఈ అమ్మడిని జనాలు మాత్రమే కాకుండా సినీ వర్గాల వారు కూడా పక్కన పెట్టేసినట్లుగా ఉన్నారు. అందుకే ఈమద్య కాలంలో ఈ అమ్మడు కనీసం ఒక్కటి రెండు చిన్నా చితకా ఆఫర్లను కూడా దక్కించుకోలేక పోతుంది అల్లుడు అదుర్స్ మరియు మాస్ట్రో సినిమాల్లో నటించిన ఈ అమ్మడు కమర్షియల్ గా మళ్లీ బ్రేక్ ను దక్కించుకోలేక పోయింది






# ఈ లుక్ కోసం 10ఏళ్లు శ్రమించిన సింగర్



ఇటీవలి కాలంలో గాయనీగాయకులు కూడా ఫిట్ నెస్ ఫ్రీక్ లు గా మారుతున్నారు. అందాల కథానాయికలకు ధీటుగా తమదైన గ్లామర్ తో ఓలలాడిస్తున్నారు. హీరోయిన్లతో పోలిస్తే టూ హాట్ గా కనిపించే గాయనీమణులకు కొదవేమీ లేదు. ఇక పాప్ గాయనిగా పాపులరైన నేహాభాసిన్ పరిచయం అవసరం లేదు. జగ్ ఘూమేయా (సుల్తాన్) .. ధుంకీ (మేరే బ్రదర్ కి దుల్హన్).. పర్వా వంటి చార్ట్ బస్టర్ సాంగ్స్ పాడిన గాయనిగా తనకంటూ ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. బ్యాండ్ మేనేజ్ మెంట్ సమయంలో తన ఫ్యాటీ స్టమక్ ని చూస్తూ చాలా సిగ్గుపడేదానిని అని నేహా ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకుంది. అందాన్ని కాపాడుకునేందుకు గాయణీమనులు కూడా చాలా చేయాలి. నిరంతరం జిమ్ యోగా అంటూ పెద్ద షెడ్యూల్ ని క్రమం తప్పకుండా పాటించాలి. అప్పుడు మాత్రమే టోన్డ్ ఫిజిక్ ని మెయింటెయిన్ చేయగలరు. చాలా ఏళ్లుగా శ్రమించి నేహాభాసిన్ తన రూపాన్ని ఇప్పటికి మార్చుకోగలిగింది. మునుపటిలా బాన పొట్టతో కనిపించడం లేదు. పూర్తిగా టోన్డ్ ఫ్లాట్ స్టమక్ తో కనిపిస్తోంది. ఫిట్ బాడీతో గుబులు పుట్టిస్తోంది. ఇక తాజా ఇంటర్వ్యూలో నేహా కొన్ని సంచలన విషయాలను వెల్లడించింది. సరైన ఆకృతిలో నా పొట్ట లేనందున నేను అంతర్జాతీయ పాప్ స్టార్ ని కాలేనని అనుకునేదానిని అంటూ తన నిరాశ గురించి వెల్లడించింది. ఒకప్పుడు నేహా భాసిన్ పొట్టను చూసి వెక్కిరించేవారట. ఆమె కెరీర్ ప్రారంభ దశలో వెక్కిరింతలు.. అనుచిత వ్యాఖ్యల కారణంగా తాను చాలా మారానని తెలిపింది. బొద్దుతనం వల్ల అనారోగ్యం కూడా వెంటాడేదని వెల్లడించింది. ఇప్పుడు అద్భుతమైన రూపంతో ఆరోగ్యంగా ఉన్నందుకు సంతోషంగా ఉంది. అంతేకాదు తన శరీరాన్ని ఇలా మార్చుకోవడానికి లేదా మలుచుకోవడానికి ఏకంగా ఆమెకు ఒక దశాబ్దం పట్టిందట. నేను 2002లో %ఎ×వాా%తో నా కెరీర్ ని ప్రారంభించినప్పుడు ముఖ్యంగా మేనేజ్ మెంట్ లో చాలా బాడీ షేమింగ్ ఎదుర్కొన్నాను. ఆ తరువాత నేను 10 సంవత్సరాలు నా బరువు సమస్యల వల్ల చాలా అనారోగ్యం ఎదుర్కొన్నాను. నా శరీరాన్ని రూపాన్ని అంగీకరించేందుకు నిరంతరం పోరాడాను. నా మనసులో ఇవన్నీ పాతుకుపోయాయి" అని నేహా భాసిన్ చెప్పారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com